ప్రజాశక్తి
శనివారం 26 ఏప్రిల్ 2025

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలోని భీమవరం పంచాయితీ నక్కగొయ్యి పీవీటీజీ గ్రామానికి సీసీ రోడ్డు, స్థానిక గ్రామానికి చెందిన వ్యక్తిని అంగన్వాడీ టీచర్ గా నియమించాలని, తీగలవలస పంచాయితీ కిన్నెర్లోవ, పనసబంధ గ్రామాలకు తారు రోడ్డు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ, సీపీఎం మండల నాయకులు సూడి పల్లి కొండలరావు కోరారు. శుక్రవారం స్థానిక ప్రజలతో కలిసి పాడేరు ఐటీడీఏలో నిర్వహించిన గ్రీవెన్స్ నీ కోసం కార్యక్రమానికి గ్రామస్తులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ పద్మావతీకు వినతిపత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పనసబంధ సీపీఎం వార్డు మెంబర్ సీదరి చంద్రబాబు, కొర్ర చిత్రన్న, రమేష్, మర్రి కష్ణారావు,సన్యాసిరావు, అప్పలరాజు, నాగేశ్వరరావు ,దావీధు, శ్యామ్, చిత్తాయి, రాధ, సత్యవతి,పుష్ప, నందాయి, రాజులమ్మ పాల్గొన్నారు

నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

అల్లూరి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం చేయాలి

▶▶ 20 సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్

ప్రజాశక్తి- పాడేరు :అల్లూరి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం చేయాలని 20 సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్ ఆదేశించారు.జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాల పైన జాయింట్ జిల్లా కలెక్టర్ అభిషేక్ గౌడ్ సమన్వయంతో శుక్రవారం కలెక్టరేట్లో సమీక్ష చేశారు. , అరకు పార్లమెంట్ సభ్యురాలు తనూజ రాణి, వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష కు హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో చైర్మన్ లోతైన చర్చ నిర్వహించారు. ప్రధాని మోడీ సంకల్పం వికసితభారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణతో వికసిత అల్లూరి సీతారామ రాజు జిల్లాగా రూపుదిద్దాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశించారు. గత 5 సంవత్సరాల ఉపాధి హామీ మెటీరియల్, లేబర్ కాంపోనెంట్ బడ్జెట్, వాస్తవంగా ఖర్చు చేసిన వివరాలను, నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన కుటుంబానికి నిర్దేశిత 100 రోజుల పని దినాలలో సగటున రోజుల పనిదినాలు మాత్రమే వినియోగించు కున్నందున పనిదినాల వినియోగం పెంచాలని అధికారులకు సూచించారు.జల్ జీవన్ మిషన్లో భాగంగా 1,293 పనులు జరుగుతున్నట్లు, 2,389 పనులు ప్రారంభం కాలేదని అధికారులు చెప్పారు. పాడేరు డివిజన్లో 1,555 గ్రామాలకు రహదారుల అనుసంధానం సమస్య జిల్లాలో ఉందని, గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరగాల్సినటువంటి అవసరం ఉందని అధికారుల దృష్టికి తెచ్చారు. 180.86 కోట్ల అంచనా వ్యయంతో 29 పనులు 175 కిమీ పనులలో రెండు పనులు పూర్తి అయ్యాయని, యి, 9 పనులకు అటవీశాఖ అనుమతులు మంజూరు కావాలని, 18 పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. మరో 10.69 కోట్ల రూపాయిల పనులకు సంబంధించి 6.20 కిమీ రహదారి, రెండు బ్రిడ్జిల పనులు సాగుతున్నాయన్నారు. రంపచోడవరం డివిజన్లో గ్రామీణ సడక్ యోజన " కింద గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరగాల్సినటువంటి అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. 33.92 కోట్ల అంచనా వ్యయంతో 8 పనులు 69.49 కిమీ పనులలో కేవలం 6 పనులు పూర్తి అయ్యాయని, 2 పనులకు అటవీశాఖ అనుమతులు మంజూరు కావాలని అధికారులు తెలిపారు. మరో 12 పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.పీఎం జన్మన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్)లో భాగంగా రంపచోడవరం డివిజన్ లో మొదటి విడత - 2023 - 24 సంబంధించిన 29.48 కిమీ రహదారుల 11 పనుల కోసం 24.52 కోట్లు కేటాయించగా 7 పనులకు అగ్రిమెంట్ పూర్తి అయ్యాయని, ఈ పనులన్నీ మార్చి 2026 నాటికి పూర్తి అవుతాయని అధికారులు తెలిపారు. చింతూరు డివిజన్లో గ్రామీణ సడక్ యోజన " కింద గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరగాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి ఆయన తీసుకొచ్చారు.పీఎం జన్మన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్లో భాగంగా చింతూరు డివిజన్లో 7.72 కిమీ రహదారుల పనుల కోసం 7.83 కోట్లు, కేటాయింపులు జరిగి టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యాయన్నారు.జిల్లాలో స్వయం సేవ గ్రూపులలోని మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే జిల్లాలో లాక్ దీదీలను పెంచాలని, చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారని, 2 డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలో స్వయం సహాయక గ్రూపులకు శిక్షణ ఇచ్చి వీటి ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూర్చాలని సూచించారు .పీఎంఏవై గ్రామీణ్ క్రింద జిల్లాలో కేటాయించిన గృహాలకు నివాసయోగ్యమైన మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయంకు అర్హులుగా 33,253 మంది ఉండగా 28,877 మందిని ఇప్పటివరకు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు, ఈ పథకం క్రింద కనిష్ఠంగా 30 వేలు, గరిష్టంగా 78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. స్వయం సేవ గ్రూపులతో అనుసంధానమై నిర్దేశించిన లక్ష్యాలు అందుకోవాలని అధికారులను ఆదేశించారు.సోలార్ ప్యానెల్ ఇన్స్టలేషన్ కోసం 268.32 ఎకరాల భూమి అవసరంకాగా, ఇప్పటివరకు 62.14 ఎకరాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 2024 - 25 న 1,54,266 మంది రైతులు సంవత్సరానికి 6 వేలు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి సహాయం పొందుతున్నారని, గడచినా 6 సంవత్సరాలలో దాదాపు 1,000 కోట్ల రూపాయిలు పైగా ఈ జిల్లా రైతులకు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ దినకర్

విద్యా ప్రమాణాల మెరుగుకు పటిష్ట చర్యలు

జెసి అభిషేక్ గౌడ్

ప్రజాశక్తి-పాడేరు టౌన్: విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి పటిష్టమైన కార్యాచరణ, ప్రణాళికలు రూపొందించాలని ఐటిడిఎ ఇంచార్జి పిఒ జెసి ఎంజె అభిషేక్ గౌడ్ ఆదేశించారు. సప్లమెంటరీ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. 11 మండలాల ఎంఇఒలు, ఎటిడబ్ల్యూఒలతో శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో పది ఫలితాలు, సప్లమెంటరీ పరీక్షలకు ఫీజులు చెల్లింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 28వ తేదీ నుండి పది ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. వచ్చే ఏడాది నుండి ప్రతీ మండలంలో సూపర్ 50 తరగతులు నిర్వహిస్తామన్నారు. ఎటిడబ్ల్యూఒలు సమన్వయంతో గిరిజన విద్యా సంస్థలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి కృషి చేయాలని ఆదేశించారు. జిరో పర్సంటేజి వచ్చిన పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. పాడేరు ఐటిడిఎ పరిధిలో 11472 మంది విద్యార్థులలో 4704 మంది విద్యార్థులు పది పరీక్షలలో పెయిలయ్యారన్నారు. వీరందరికి సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈనెల 30 వతేదీలోగా ఫీజులు చెల్లించాలన్నారు. పెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సబ్జెక్టుల వారిగా తగిన శిక్షణ అందించాలన్నారు. ఎటిడబ్ల్యూఒలు, ఎంఇఒలు ప్రతి రోజు మూడు పాఠశాలలను సందర్శించి బోధనా ప్రక్రియను పరిశీలించాలన్నారు. జిరో పర్సంటేజి పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలు తనిఖీ చేసినపుడు పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని విద్యా సంస్థలను ఎంఇఒలు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎంఇఒల మాట వినక పోతే సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. టీచర్లకు వచ్చే ఏడాది వర్కుషాపు నిర్వహిస్తామని అన్నారు. ప్రతీ నెలా విద్యార్థులకు యూనిట్ పరీక్షలు పెట్టాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థుల పైనే కాకుండా 6వ తరగతి విద్యార్థుల నుండి విద్యా సామర్థ్యాలు పరిశీలించాలని చెప్పారు. ఈ సమావేశంలో టిడబ్ల్యూ డిడి ఎల్.రజని, డిఇఒ పి.బ్రహ్మాజీరావు, సమగ్ర శిక్ష ఎపిసి స్వామి నాయుడు, 11 మండలాల ఎంఇఒలు, ఎటిడబ్ల్యూఒలు, తదితరులు పాల్గొన్నారు..

మాట్లాడుతున్న ఐటిడిఎ ఇంచార్జి పిఒ, జెసి అభిషేక్

సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ

భూ రీ సర్వే వివరాలు అప్‌లోడ్ చేయాలి : సబ్ కలెక్టర్ కల్పశ్రీ

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీ ఏడు మండలాల్లో భూ హక్కు భూ చట్టం ద్వారా రీ సర్వేకు సంబంధించిన వివరాలని వెంటనే అప్లోడ్ చేయాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో ఏడు మండలాలకు సంబంధించిన తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో ఆర్‌డిడి సర్వే కెజియా కుమారి ఆధ్వర్యాన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ రీ సర్వే వివరాలను వీఆర్వోల లాగిన్ నుండి తహశీల్దారు లాగిన్లకు అప్లోడ్ చేయాలన్నారు. రీ సర్వేలో ఏమైనా ఇబ్బందులుంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. యజమానుల పేర్లతో ఉన్న భూములను వారి వారసులకు మ్యుటేషన్ చేయాలన్నారు. ఆర్ డిడి సర్వే కెజీయా కుమారి మాట్లాడుతూ ఏజెన్సీలో 133 గ్రామాలలో రీసర్వే చేయడం జరిగిందని, ఇంకా 268 గ్రామాలలో రీ సర్వే చేయవలసి ఉన్నదని తెలిపారు. రీసర్వే పూర్తి చేసిన వాటికి గజిట్ నోటిఫికేషన్ కొరకు ఈ వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 13వ నోటిఫికేషన్ సర్టిఫికెట్ జారీ చేసిన తర్వాత మళ్లీ ఎవరు గ్రీవెన్స్‌కు రీ సర్వే కోసం దరఖాస్తులు రాకుండా చూసే బాధ్యత సంబంధిత విఆర్ఓపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఎస్టిఏఎస్‌విఎన్ కుమార్, ఏడిసిఎస్ శ్రీనివాస్‌రెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా నోడల్ అధికారి ఎస్.నాగేశ్వరరావు, డిఎస్ఎల్ఓ కె. దేవేంద్రుడు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.లక్ష్మణ్, తహశీల్దార్లు పి.రామకృష్ణ, కే సూర్యనారాయణ, కరక సత్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, ఏఎస్ సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్లు స్వామి, శ్రీరాములు మండల సర్వేయర్లు, గ్రామ సచివాలయాల సర్వేయర్లు, విఆర్ఒలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో నిరసన తెలుపుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నేతలు

మెగా డిఎస్సిలో గిరిజనులకు అన్యాయంపై నిరసన

- 100 శాతం ఉద్యోగాలు ఆదివాసీలకు కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సిలో ఆదివాసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రం రాజవొమ్మంగిలో ఎపి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి, అల్లూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంజం జగన్నాథం, కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 881 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానుండగా, పాడేరు ఐటిడిఎ పరిధిలో 24, రంపచోడవరం డివిజన్లో నాలుగు పోస్టులు మొత్తంగా కేవలం 30 పోస్టులు మాత్రమే గిరిజనులకు దక్కుతాయని, మిగిలిన 851 ఉద్యోగాలను వేరే వాళ్ళ పరం కానున్నాయని పేర్కొన్నారు. 1/70 చట్టం ప్రకారం ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు తప్ప వేరే వాళ్లకు ఆకాశ లేనప్పుడు, ఇక్కడి శాశ్వత ఉద్యోగాలు ఇతరులకు ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. జిఒ3కు ప్రత్యామ్నాయంగా ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి, మన్యంలోని ఉపాధ్యాయ పోస్టులన్నీ గిరిజనులతో భర్తీ చేసేలా ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారుం. ఈనెల 30లోగా ఆదివాసీ ప్రత్యేక డిఎస్సిపై స్పష్టమైన ప్రకటన చేయకుంటే జిల్లా వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాండవుల ప్రసాద్, రమేష్, సింగిరెడ్డి అచ్చారావు, సిహెచ్.ధర్మరాజు, గిరిజనులు పాల్గొన్నారు.

గిరిజన ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ప్రకటించాలి

విఆర్.పురం : గిరిజన ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ప్రకటించాలని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి, ఎంపిటిసి పూనెం ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని రేఖపల్లిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పస్తామని ఎన్నికల సందర్భంగా అరకు సభలో ప్రకటించిన చంద్రబాబు నేడు ఆ ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు కారం సుందరయ్య, చిక్కాల రామారావు, పీసా కార్యదర్శి సారా పాండు రాజు, సోడి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిటిసి పూనెం ప్రదీప్‌కుమార్

పోసమ్మగండి బోటు పాయింట్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-దేవీపట్నం

పోసమ్మగండి బోటు పాయింట్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం రంపచోడరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టూరిజం, పోర్టు అధికారుల అండదండలతో ఇష్టనుసారంగా లాంచీల యాజమాన్యం వ్యవహరిస్తున్నారని, తక్షణమే ఐటీడీఏ పిఓ, సబ్ కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో లాంచీల నిర్వహించి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని, లాంచీల నిర్వహణలో ప్రైవేటు వ్యక్తుల జోక్యాన్ని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. టూరిజం అధికారులు, లాంచీల యజమాన్యం తమ ఆదాయాలు మాత్రమే చూస్తున్నారు తప్ప టూరిస్ట్‌ల కోసం ఏమాత్రం ఆలోచించడం లేదని పేర్కొన్నారు. పోచమ్మ గండి బోట్ పాయింట్ వద్ద కూర్చోవడానికి నిలువ నీడలేదని, శుభ్రత కూడా పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేని లాంచీల్లో పరిమితికి మించి పర్యాటకులను ఎక్కించి ప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితి ఉందన్నారు. శుభ్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కాని ఒక్కో పర్యాటకుని నుండి శుభ్రత కోసం రూ.100 వసూలు చేస్తున్నారని తెలిపారు. మహిళలు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇదే నిర్లక్ష్యం కొనసాగిస్తే వారిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

వి.శ్రీనివాసరావుపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

ప్రజాశక్తి-పాడేరు: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పై ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించాలని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి పి అప్పల నరస శుక్రవారం ఒక ప్రకటనలో రాజకీయ పార్టీల,ప్రజా సంఘాలను కోరారు. ప్రజల పక్షాన నిలబడి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం చేయాలని పోరాడుతున్న శ్రీనివాసరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉండి ఎంఎల్ఏ రఘురామక్రిష్ణంరాజు ని వెంటనే ప్రభుత్వం రాజ్యంగబద్ధమైన పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.పేద ప్రజల కోసం ప్రాణలర్పిస్తున్న సిపిఎంని విమర్శించే హక్కు లేదని అన్నారు. శ్రీనివాసరావుపై రఘురామకృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాళ్లుతేలిన రహదారి

అస్తవ్యస్తంగా రహదారులు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ:మండలంలోని కితలంగి పంచాయతీ దూదుగుడ, కొల్లాపుట్టు పంచాయితీ ఎగువ కొల్లాపుట్టు రోడ్లు అధ్వానంగా ఉండడంతో ఆ గ్రామస్తులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దూదుగూడలో మట్టి రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడటంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొల్లాపుట్టులో గత మూడేళ్ల క్రితం బిటి రోడ్డు నిర్మాణానికి చిప్స్ రాళ్లు వేసి అసంపూర్తిగా వదిలేయడంతో రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

రుణాల మంజూరు

ప్రజాశక్తి -అనంతగిరి:ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇద్దరు లబ్ధిదారులకు నిధులు మంజూరు అయ్యాయని ఎంపీడీవో ఏవివి. కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుణాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా బ్యాంకర్ల తో ఇంటర్వ్యూ నిర్వహించి గుర్తించామని తెలిపారు. పది లక్షల 50 వేల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. దేవరపల్లి యూనియన్ కార్పొరేషన్ బ్రాంచ్ రెండు లక్షల 50 వేలు మంజూరు చేయగా లక్ష రూపాయలు సబ్సిడీ, అనంతగిరి యూనియన్ బ్యాంక్ 8 లక్షలు మంజూరు చేయగా మూడు లక్షల ఇరవై వేల సబ్సిడీ రుణాలు కింద మంజూరు ఆయ్యాయని తెలిపారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి తెలిపారు. మండలంలోని ఉద్దండపురంలో సిపిడబ్ల్యూఎస్ వాటర్ ప్రాజెక్టును శుక్రవారం డిపిఒ శిరీషా రాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ రామస్వామిలతో కలిసి పరిశీలించారు. వేసవిలో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు కుళాయిలు ద్వారా తాగునీరు సరఫరా అయ్యేటట్లు చర్యలు చేపట్టాలని సూచించారు.

రక్షణ, నిఘా వర్గాల వైఫల్యంతోనే ఉగ్రదాడి

-సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్
- మృతులకు సిపిఎం ఆధ్వర్యాన కొవ్వొత్తులతో ఘన నివాళి

ప్రజాశక్తి-రంపచోడవరం

దేశ రక్షణశాఖ, నిఘా వర్గాల వైఫల్యం వల్లే జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు పర్యాటలకులను పొట్టన పెట్టుకున్నారని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ జమ్మూ అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో విహారయాత్రకు వచ్చిన పర్యాటకులే లక్ష్యంగా పాకిస్థాన్ కేంద్రంగా పని చేసే లష్కరే తొయిబా అనుబంధ విభాగం ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఈ దాడికి పాల్పడిందని తెలిపారు. ఈ ఘటనలో 27మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. కేవలం రక్షణ విభాగం, నిఘా విభాగాల వైఫల్యం వల్లనే ఉగ్రవాదులు ఈ దాడికి తెగించారని పేర్కొన్నారు. పాకిస్తాన్ మిలిటరీ అధికారులు ముందస్తుగానే భారత్‌పై దాడి చేస్తామనిక ప్రకటించినా నిఘా వర్గాలు దానిని పట్టించుకోలేదన్నారు. భారత మిలటరీలో ఖాళీగా ఉన్న సుమారు 1,80,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకట్, మట్ల వాణిశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు ఐ.వెంకటేశ్వర్లు, పులి సంతోష్, పాయం సీతారామయ్య, శాంతి రాజు, శ్రీను, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు, కార్యకర్తలు

ఉగ్రదాడిని ఖండించండి : సిపిఎం

విఆర్.పురం : పహెల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని రేకపల్లి ప్రధాన రహదారి కూడలిలో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన అమాయక పర్యాటకులపై ముష్కరులు దాడి చేయడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన కుటుంబాలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, పంక్కు సత్తిబాబు గుండుపూడి లక్ష్మణరావు, కారం సుందరయ్య, చీరపు తాతబాబు, పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శి వెటకాని సూరి, సారా పాండురాజు, కమ్మసిచ్చి సత్యనారాయణ, పంకు చందు, ఆత్మకూరి కాంతారావు, వీర్ల నాగేశ్వరరావు, నాళ్ళారపు ప్రకాశరావు, గూటాల శివ, కుంజా కన్నయ్య, సోడే మల్లయ్య, అజరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ర్యాలీ

అరకులోయరూరల్ : జమ్ము కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని జనసేన పార్టీ నాయకులు గ్రీన్ వ్యాలీ జంక్షన్ నుంచి నాలుగు రోడ్డు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆరకు నియోజకవర్గ ఇన్చార్జ్ చెట్టి చిరంజీవి మాట్లాడుతూ, పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి క్రూరమైన చర్య అన్నారు. ఈ దాడిలో పర్యాటకులు మృతి చెందటం బాధాకరమన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి, భవిష్యత్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా రూరల్ కార్యదర్శి ముల్లంగి శ్రీనివాసరెడ్డి, అరకు నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు గూనేశ్వరరావు, కోటేశ్వరరావు పడాల్, రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

విఆర్.పురం మండలం రేఖపల్లిలో...

అరకులోయలో...

పిజిఆర్ఎస్‌లో 104 వినతుల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఐటిడిఎలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 104 వినతులు అందాయి. సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. రహదారుల నిర్మాణాలు, తాగునీటి సమస్యలు, అంగన్వాడీ భవన నిర్మాణాలు, సామాజిక పింఛన్లు, అటవీ హక్కు పత్రాలు, బస్సు సౌకర్యాలపై ఫిర్యాదులు వచ్చాయి.

కొయ్యూరు మండలం డౌనూరు పంచాయితీ తుర్రగడ్డ గ్రామానికి చెందిన ఎస్.దుర్గమ్మ వితంతు పింఛను మంజూరు చేయాలని, పెదబయలు మండలం కుంతర్ల పంచాయితీ లుక్రిపుట్టు గ్రామానికి చెందిన ఎ.భాస్కరరావు, ఎ.రామమూర్తి, యం.రాంబాబు నాయుడు అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని, గ్రామానికి రోడ్డు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. అరకువేలి మండలం గన్నెల పంచాయితీ గన్నెల గ్రామానికి చెందిన బిబి ముక్తమణి తన భూమిని ఆక్రమిస్తున్నారని, తగిన చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ, బెన్నవరం గ్రామస్తులు ఎస్.పావని, కె.వెంకటరావు, ఎస్.వినోద్ కుమార్ తాగునీరు సమస్య పరిష్కరించమని అర్జీని అందజేశారు. పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీ, సంతపుట్టు గ్రామానికి చెందిన ఎస్.కుమారి రేషన్ కార్డు మంజూరు చేయమని దరఖాస్తు అందజేశారు. ముంచింగిపుట్టు మండలం కితలంగి పంచాయితీ కితలింగి గ్రామానికి చెందిన ఒ.సుబ్బారావు అంగన్వాడి భవనం మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సి.జమాల్ భాషా, టిడబ్ల్యు డిడి ఎల్.రజని, డిఇఓ పి.బ్రహ్మాజీరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.జగన్మోహనరావు, జిల్లా రవాణా అధికారి ఎస్.లీలాప్రసాద్, కార్మిక శాఖాధికారి బి.సుజాత, తహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎ.రోహిణి పాల్గొన్నారు.

గీతంలో మెటీరియల్ రీసెర్చి ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-మధురవాడ : నూతన పదార్థ విజ్ఞాన పరిశోధనలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో ఏర్పాటు చేసిన గీతం మెటీరియల్ రీసెర్చి ప్రయోగశాలను శుక్రవారం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్‌పై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అధ్యయనాలను దృష్టిలో ఉంచుకుని అధునాతన సాంకేతిక పరికరాలతో ఈ ల్యాబ్‌ను నెలకొల్పామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ అందిస్తున్న పలు యుజి, పిజి సైన్స్ కోర్సులలో ప్రవేశం పొందే వారికి అధునాతన ప్రయోగశాలలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. విద్యార్థి దశలోనే శాస్త్ర పరిశోధన పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించే కృషి చేస్తున్నామని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎ.వి.ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టూ రసాయనశాస్త్రంలో కోర్సులు రూపొందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ ఔషధ పరిశ్రమలు ఫైజర్ హెల్త్ కేర్ లిమిటెడ్, లారస్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, సోలార్ ఫార్మా వంటి కంపెనీలు గీతంలో రసాయన శాస్త్ర విద్యను అభ్యసించే విద్యార్థులకు స్పాన్సర్‌లూగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రయోగశాల పర్యవేక్షక అధికారి డాక్టర్ హరిహర పాడి మాట్లాడుతూ మెటీరియల్ రీసెర్చ్ ల్యాబ్‌లో పౌడర్ ఎక్స్‌ఆర్‌డితో పాటు ఎఫ్‌టిఐఆర్ స్పెక్ట్రోఫోటో మీటర్, బాల్‌మిల్, అడ్వాన్స్‌డు సింథటిక్ పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీలు

విఆర్.పురం, సీలేరుల్లో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-విఆర్.పురం : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పిహెచ్‌సి నుండి రేఖపల్లి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. మలేరియా అంతం అందరి బాధ్యత, దోమ తెరలు వాడండి దోమకాటు నివారించండి, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి, వేపాకు పొగ దోమలకు సెగ, నెట్ కట్టు దోమ పట్టు, నిల్వ ఉన్నా నీళ్ల దోమలకు పుట్టినిల్లు, దోమకాటు వద్దు దోమతెర ముద్దు, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత వంటి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ సర్వలత పీహెచ్ ఎన్ భద్రకాళి హెల్త్ పున్నమ్మ ఏఎన్ఎంలు చంద్రమ్మ, బాబాయమ్మ, పార్వతి, అనూష, పార్వతి, భీమమ్మ, హెల్త్‌ఎల్ శ్రీనివాస్, సత్యనారాయణ, ఆశాలు పాల్గొన్నారు.

అడ్డతీగల : స్థానిక మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ప్రపంచ మలేరియా దినోత్సవ ఫంక్షన్ నిర్వహించారు. డాక్టర్ యమ్.అనిల్ కుమార్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి వచ్చిన వారు అపోహ చెందనవసరం లేదు, వైద్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు ప్రసన్న దేవి, అనూష, స్టాఫ్ వరలక్ష్మి, రామలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమారి, లక్ష్మి, శాంతి, సునీత, సీత జానికి దేవి, రామకృష్ణ, దేవుడు పాల్గొన్నారు.

సీలేరు : ప్రజలు మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సీలేరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ మస్తాన్ వలీ, సౌమ్య పేర్కొన్నారు. జీకే వీధి మండలం సీలేరులో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం పిహెచ్సి నుంచి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. దోమల్ని తరిమికొట్టండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి, దోమ చిన్నది వ్యాధి పెద్దది అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ త్రినాధ సత్యనారాయణ ఆరోగ్య పర్యవేక్షకులు ఏఎన్ఎం కుమారి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రంపచోడవరం : ఏజెన్సీలో మలేరియా ప్రబలకుండా ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్లు కెవిన్, శ్వేత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మలేరియా డిఎంఒ కార్యాలయం నుండి ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లతో, సబ్ యూనిట్ అధికారులతో, ఎంపిహెచ్ఓలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ శ్రీనివాసరాజు, హెల్త్ వర్కర్ వై చిన్నారావు, లవుడు, ఎయస్ఒలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగలలో మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కుమార్

రంపచోడవరంలో మలేరియా అవగాహన ర్యాలీ

గిరిజన విలువిద్య పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మధురవాడ : జనజాతీయ క్రీడా మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీతం కళాశాల వేదికగా గిరిజన విలువిద్య పోటీల రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారభించారు. ఈ పోటీల్లో ఆంధ్రాతోపాటు ఒడిశా, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలు, అండమాన్, నికోబార్ ద్వీప సమూహం నుండి పలుగురు గిరిజన విద్యార్థులు పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, గిరిజన యువతలోని సంప్రదాయ విలువిద్య నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఒక గొప్ప వేదికగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనజాతీయ సంవత్సర క్యాలెండరులో భాగంగా, గతనెల 12న విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి గిరిజన చిత్రలేఖనం, కళల పోటీ నిర్వహించామని, ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 250 మంది గిరిజన కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారన్నారు. రాష్ట్రంలోని 27.39 లక్షల గిరిజనుల సమగ్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, రాష్ట్రంలో మొత్తం 34 షెడ్యూల్డ్ తెగలు, వాటిలో 11 పివిటిజిలకు అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గిరిజన విలువిద్య పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

30న పాలిసెట్

- 29లోగా పరీక్ష ఫీజు చెల్లింపునకు అవకాశం

ప్రజాశక్తి- భీమునిపట్నం : ఈ నెల 30న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష జరుగుతుందని స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు పత్రం (ఆధార్ కార్డు), హెచ్‌బి పెన్సిల్, బ్లూ, బ్లాక్ బాల్ పెన్, ఎరైజర్, షార్పనర్ వెంట తీసుకుని ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రంలోకి రావాలన్నారు. పాలిసెట్ దరఖాస్తు సమయంలో ఫీజు పేమెంట్ ఫెయిల్, హాల్ టికెట్ పొందలేకపోయిన విద్యార్థులు సంబంధిత విద్యార్థులు రెండు పాస్ ఫోటోలు, ఆధార్ నంబర్, ఎస్ఎస్‌సి హాల్ టికెట్‌తో ఓసి, బిసి విద్యార్థులు రూ.400, ఎస్‌సి ఎస్‌టి విద్యార్థులు రూ.100 పరీక్ష రుసుముతో ఈనెల 29న సాయంత్రం 4గంటలలోగా తమ కళాశాలకు వచ్చి ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని సూచించారు.

అంబేద్కర్ విగ్రహాన్ని పునరుద్ధరించాలి

ధర్నా చేస్తున్న నేతలు, స్థానికులు

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు ఆక్సిజన్ డిఫెన్స్ కాలనీలో స్థానిక మహిళలు, ప్రజా సంఘాలు ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన అధికారులు, ఇపుడు దాన్ని యథాస్థానంలో మళ్లీ ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేశారు శుక్రవారం అంబేద్కర్ విగ్రహం తొలగింపును నిరసిస్తూ పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు యం.లక్ష్మి, భీంసేన వార్ ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. వెంకటేశ్వర్లు, ఆక్సిజన్ డిఫెన్స్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వనలత కుమారి, సందీప్, మణి, దీప తదితరులు ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి, తహశీల్దార్ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ విగ్రహాన్ని చట్ట విరుద్ధంగా తొలగించిన అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోలేని అధికార యంత్రాంగం, అంబేద్కర్ విగ్రహాన్ని అత్యంత దుర్మార్గంగా తొలగించారని మండిపడ్డారు. దళితులు మహిళలు నిలువరిస్తున్నా పట్టించుకోకుండా దౌర్జన్యంగా చేశారని ఆక్షేపించారు. దీనిపై తహశీల్దార్ ఆనందరావు స్పందిస్తూ, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ఆయన ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

నేడు యంగ్ అడ్వకేట్స్ కన్వెన్షన్

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, విశాఖపట్నం యూనిట్ ఆధ్వర్యంలో శనివారం యంగ్ అడ్వకేట్స్ కన్వెన్షన్ డాబా గార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఐలు విశాఖ యూనిట్ గౌరవాధ్యక్షుడు బివి.రామాంజనేయ తెలిపారు. ఈ కన్వెన్షన్‌కు విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. విశాఖపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంకె శ్రీనివాస్, ఆలిండియా ఐలు వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర్ రాజేంద్రప్రసాద్, మాజీ అధ్యక్షులు వైద్యుల రవీంద్రబాబు, ఆంధ్ర యూనివర్సిటీ లా కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె సీతామాణిక్యం, యంగ్ అడ్వకేట్స్‌తో ఇంట్రాక్ట్ అవుతారన్నారు.కార్యక్రమానికి 500 మంది యువ న్యాయవాదులు రానున్నారన్లి ఐలు యూనిట్ జిల్లా అధ్యక్షులు అల్లు సురేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు తెలిపారు.

క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న జెన్‌కో ఎస్ఇ చంద్రశేఖర్

సమ్మర్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో మారెమ్మ అమ్మవారి 53వ వార్షిక మహోత్సవం సందర్భంగా ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు యూత్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. డిఎవి పాఠశాల ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో శుక్రవారం ఉదయం క్రికెట్ పోటీలను ఏపీ జెన్కో ఎస్ఇ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, గెలుపు ఓటములు సహజమని సూచించారు. ముందుగా టూరిస్టులపై దాడికి నిరసనగా, మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు అల్లూరి జిల్లా జీకే వీధి, చింతూరు మండలాల వరకు ఈ పోటీల్లో క్రీడాకారులు పాల్గొనవచ్చని చెప్పారు. క్రీడాకారులకు బాలాజీ లాడ్జి ఓనర్ నక్క జ్ఞానేశ్వర్‌రావు టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఈఈలు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరెడ్డి, డిఈఈలు దుర్గా శ్రీనివాస్, శ్రీనివాస్, ఏఇ సిహెచ్ సురేష్, ఏపీ జెన్కో ఎకౌంటు ఆఫీసర్ ఈవివి సత్యనారాయణ, ఎంపీటీసీ పిల్ల సాంబమూర్తి, సర్పంచ్ పాంగి, ఉప సర్పంచ్ దుర్జో కే వల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీను, వానపల్లి అప్పారావు, తెదేపా నాయకులు చిటికెల రాము, సీనియర్ క్రీడాకారులు ఎస్ నాగేష్, డి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సీలేరు మారమ్మతల్లి అమ్మవారి 53వ వార్షిక మహోత్సవం సందర్భంగా పర్యావరణ హిత చలివేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ పాంగి దుర్జో, పంచాయతీ కార్యదర్శి పరశురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా శుక్ర, శని, ఆదివారాల్లో మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీను, వి.అప్పారావు, కూటమి నాయకులు సదరం మారిబాబు, చీటికెల రాము, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మారెమ్మ ఆలయంలో పూజలు

జీకే వీధి మండలం సీలేరులో మారెమ్మ అమ్మవారి 53వ వార్షిక మహోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం అన్నవరంకు చెందిన ఎంకేటిఎన్ ప్రసాదు మిత్ర బృందం ఆర్థిక సహాయంతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదకర వాగులు, జలపాతాల్లో దిగొద్దు

ప్రజాశక్తి-రంపచోడవరం : ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రమాదకరమైన వాగులు, జలపాతాల్లో ఎవరూ దిగొద్దని మండల తహశీల్దారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాగులు జల పాతాలు ఒక్కసారిగా పొంగడం వల్ల గ్రామస్తులు, టూరిస్ట్ దిగి మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదకరమైన వాగుల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తున్నామని చెప్పారు.

మలబార్‌లో ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రముఖ బంగారు ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా పండుగ ఆఫర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా విశాఖలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మలబార్ గ్రూపు ఛైర్మన్ ఎంపి అహ్మద్ ఆ వివరాలు వెల్లడించారు. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాలు తరుగు ఛార్జీలపై 25 శాతం, ప్రీమియం స్టోన్స్ అండ్ అన్‌కట్ డైమండ్ ఆభరణాల తరుగు ఛార్జీలను 25 శాతం తగ్గిస్తున్నామని, వజ్రాల విలువపై 25 శాతం తగ్గింపు ఇస్తున్నామని తెలిపారు.

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని జల్లివారి గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు 11 నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు డిమాండ్ చేశారు. పీసా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నబాబు గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీలు తమ సమస్యలను సిపిఎం నేత ఎదుట విన్నవించారు. అనంతరం చిన్నబాబు మాట్లాడుతూ కొలతలు ఆధారంగా కూలి డబ్బులు ఇవ్వడంతో ఎండాకాలంలో కూలీలు తవ్వలేకపోతుండడంతో గిట్టుబాటు కావడం లేదని పేర్కొన్నారు. పని ప్రదేశంలో టెంటు, మజ్జిగ, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయలేదని, పనిముట్లు, సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వడం లేదని తెలిపారు. ఉపాధి పనికి సంబంధించి ప్లేస్ స్లిప్పులు కూడా ఇవ్వకపోవడంతో రోజు వారి ఎంత కూలి వస్తుందో తెలియడం లేదన్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జల్లి రాజు, జల్లి రత్తయ్య, జల్లి రాజమ్మ, కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న చిన్నబాబు తదితరులు

ఇ - కామర్స్ మోసాలపై పోరాటం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: భారతదేశ మార్కెట్‌లో ఆన్‌లైన్ మార్కెటింగ్ ఎక్కువగా జరుగుతున్న కారణంగా, మోసాలు కూడా అదే తరహాలో జరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు అమెజాన్ ఇండియా ఒక బహుళ స్థాయి నూతన విధానాన్ని రూపొందించినట్టు ఆ సంస్థ ప్రైమ్ విభాగ హెడ్ అక్షయ్ సాహీ తెలిపారు. నగరంలోని ఒక హోటల్లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సామాజిక మాధ్యమంలో ఇకామర్స్ ఎంటర్ ప్రైజ్, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫాంలలో మోసాలకు అవకాశాలు ఎక్కువ ఉన్నాయనిఇటీవల పిడబ్ల్యుసి ఇండియా గణాంకాలు బట్టి తెలుస్తోందన్నారు. వీటిని అరికట్టేందుకు అమోజాన్ రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. సురక్షితమైన,నమ్మకమైన షాపింగ్ వాతావరణాన్ని కేటాయించడానికి చొరవ కస్టమర్లకు సురక్షితమైన, నమ్మకమైన షాపింగ్ వాతావరణాన్ని నిర్ధారించడానికి తమ సంస్థ చొరవను అమలు చేసిందన్నారు. ఇందుకోసం 24/7 కస్టమర్ మద్దతు కోసం తమ కస్టమర్ సర్వీస్ సెంటర్ ఎల్లప్పుడూ పనిచేస్తుందని చెప్పారు.

పిఎం మాతృవందన యోజనపై శిక్షణ

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: మహిళా అభివద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మిషన్‌శక్తి కార్యక్రమంలో భాగంగా, ప్రధానమంత్రి మాతృవందన యోజనపై శిక్షణ కార్యక్రమం జోన్-4 జివిఎంసి కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖపట్నం, విజయ నగరం జిల్లాలకు చెందిన మహిళ, శిశు సంక్షేమశాఖలో విధులు నిర్వహిస్తు న్న సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మాతృవందన యోజన లక్ష్యాలు, ప్రయోజనాలు, పథకం అమలులో భాగస్వాముల పాత్రలను వివరించారు. శిశు సంక్షేమశాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి రీసెర్చ్, ట్రైనింగ్ స్పెషలిస్ట్ దినేష్ తాజా మార్గదర్శకాలు, నమోదు, మానిటరింగ్‌పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆరోగ్యశాఖ నుంచి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.సన్యాసిరావు మాత ఆరోగ్య నిర్వహణలో వైద్యశాఖ పాత్రపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ కష్ణసాయి, డాక్టర్ సమత తమ అనుభవాలను పంచుకున్నారు.

రేపు చలో రజక - చలో విశాఖ

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: ఉత్తరాంధ్ర రజక సంఘాల ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకుల అభినందన సభ 27వ తేదీన భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రజక ఆర్థిక కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రజకుల సంక్షేమం, అభివద్ధికి కషి చేస్తున్నారని కొనియాడారు. విశాఖపట్నంలో రజకులకు అనేక కాలనీలను దోబీఘాట్లను నిర్మించారన్నారు. తమ సామాజిక వర్గానికి చెందిన దువ్వారపు రామారావుకు శాసనమండలి సభ్యునిగా అవకాశం కల్పించడమే కాక, 2024 ఎన్నికల్లో గుంటూరు జిల్లాలో ఒక అసెంబ్లీ స్థానాన్ని తమ కులానికి చెందిన గల్లా మాధవికి ఇచ్చి గౌరవించించారని గుర్తు చేశారు. ఎండోమెంట్ కమిటీల్లో రజకులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ నెల 27న సాయంత్రం అక్కయ్యపాలెం జాతీయ రహదారిలో ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయిలో కూటమి నాయకుల అభినందన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 11 వినతులు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కి 11 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం వినతులను స్వీకరించేందుకు ప్రత్యేకంగా టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవడమే కాక పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. దీంతో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అన్ని రాష్ట్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఎపిలో మాత్రమే అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే విడుదల చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి పెద్దలు ఇచ్చిన వాగ్దానం మేరకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదం గురైన కార్మికులకు ఎక్స్‌గ్రేషియో రూ.5 లక్షలు చెల్లించాలని, పెళ్ళికానుక, డెలివరీ కానుక, చదువుకున్న పిల్లలకు స్కాలర్‌షిప్స్, గృహాలకు లోన్లు కల్పించాలని, సిమెంట్, ఐరన్, పిక్క వంటి వాటిపై జిఎస్టి ఎత్తివేయాలి కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రిల సంఘం, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు ఎస్ వీరబాబు, సత్తిబాబు, బి రాజబాబు, వి నూకరాజు, ఏ యోహాన్, కామరాజు, చిన్ని రాంబాబు, వి భద్రం తదితరులు పాల్గొన్నారు.

పునరుత్పత్తి విద్యుత్ వనరులపై వర్క్‌షాప్

ప్రజాశక్తి-ఎటపాక : డాక్టర్ పాల్రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 'ఎంపవరింగ్ ఫ్యూచర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్' అనే అంశంపై శుక్రవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వి.బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు పునరుత్పత్తి విద్యుత్ వనరుల ప్రాముఖ్యత గురించి, ప్రస్తుత ప్రపంచ అవసరాలు, వృత్తిపరమైన అవకాశాలు వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు అంశాలపై ప్రశ్నలు అడిగి లోతైన చర్చలు జరిపారు. ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులకు పునరుత్పత్తి విద్యుత్ రంగంలో నూతన ఆలోచనలు, పరిశోధన పట్ల ఆసక్తి కలిగిందని తెలిపారు. కళాశాలలో ఇటువంటి ఉపయుక్తమైన కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్ పర్సన్ వరలక్ష్మి, సెక్రటరీ జకరయ్య, కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపల్ హతీరాం తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-రంపచోడవరం : సామాజిక పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు చనిపోతే వారి భార్యలు సామాజిక పింఛన్ కొరకు సంబంధిత గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ పింఛన్లపై పలు వివరాలను వెల్లడించారు.

ఉగ్రదాడి బాధితులకు ఎన్ఎస్ఇ రూ.కోటి సాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని ఎన్ఎస్ఈ మేనేజింగ్ డైరెక్టర్, సిఈఓ ఆశిష్ కుమార్‌చౌహాన్ తెలిపారు. నగరంలోని ఒక హోటల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక్కో బాధిత కుటుంబానికి ఎన్ఎస్ఈ తరుపున రూ.4లక్షలు చొప్పున, మొత్తం రూ.కోటి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.